


# భిక్షపాత్రలు

శ్రీ సి. వి. కృష్ణరావు

"మధ్యాహ్నం గిన్నెలో అన్నం బెట్టి వుంచాను; సాయంత్రం అంట్లు తోమటానికి వేసేటప్పుడు చూస్తే ఏమీ లేదు. ఏమైనట్లు? మీరు యింట్లోనే వున్నారుగా, నేను నిద్రపోతున్నప్పుడు."

"ఒక బ్రాహ్మణకుర్రాడు వస్తే పెట్టాను."

"మరిపచ్చడి పెట్టలేదేం?"

"మాపటికి మన కుండాలిగా?"

"ఇంత పిసినిగొట్టుతనం..."

"లేకపోతే యిక్కడ సత్రం బెట్టామా?"

"సత్రం బెట్టకపోతేమాత్రం అడుక్కుతింటానికి వచ్చిన వాళ్ళదగ్గరేనా మీ స్వలాభం?"

"ఐతే నీవు రోజూకు ఎంతమందికి బిచ్చం వేస్తున్నావు?"

"వచ్చిన వాళ్ళందరకు."

"ఎంతమంది సుమారు?"

ముగ్గురు నలుగురు"

అంతమందికీ

ని వున్నావంటే చాల

ంశేసే"

మందున్నారు గనుక, ఏదో వాళ్లు వస్తూనేవున్నారు; మనం ంతూనేవున్నాం"

ఎందుకు రభస అని వూరుకున్నా. లోకం తనవల్ల పోషింపబడుతున్న దను కున్నే వ్యక్తులకు మరీ మరీ చెప్పి లాభం లేదు. ఒక చతుర్భుజం వైశాల్యం గుణించి నట్లు నేటి దారిద్ర్యావస్థ మేరకని పెట్ట లేనిది అందువల్ల ఎంత దాతృత్వంవుంటే యీ దారిద్ర్యం రూపుమాపగలదో చెప్ప లేము. జనం అలా అనుకోక తమ దాతృత్వంవల్లనే దరిద్రులు బ్రతుకుతున్నారను కుంటారు.

*  *  *  *

ప్రొద్దున్న లేచి కాలకృత్యాలు తీరినాక బజారికెళ్లాను.

ఒక కొట్టుముందర గుడ్డివాళ్లిద్దరు పాకు లాడుతూ పోతున్నారు. వారికి తోడు వేళ్లు తెగిపోయిన కుష్టురోగి. మణికట్టుతో గిన్నె పట్టుకొని "అయ్యా బిచ్చం" అంటోంది ముష్టిది, షావుకారితో. వారిద్దరూ రోడ్డు చివర నిల్చున్నారు. షావుకారు ఒక పైస విసిరేశాడు. ఆ పైస కొట్టుముందు న్నటి బండమీద పడ్డది.

చేతుల్లో గిన్నె కింద పడ్డది. వ్రేళ్లు లేని మొండిభాగాలు రెండు కాణీ అంచులమీద బెట్టి లేవనెత్తపోతోంది. రాదు. మళ్లా ప్రయత్నం. ఒక బెత్తెడు లేచాక మళ్లా క్రిందపడ్డది. షావుకారు చూస్తున్నాడు. నేనూ చూస్తూనే నిల్చున్నా.

మళ్లా మణికట్టు కాణీతో పరిశ్రమ చిక్కింది. నెమ్మదిగా తీసింది. గిన్నెలో వేయబోయింది. కిందబడ్డది. షావుకారు ముఖం చూశా.

దులపమంటున్నాడు గుమాస్తాని గాజు సామాన్ను. క్రిందపైస తీసి గిన్నెలో వేశా-షావుకారుముఖం అటు త్రిప్పుకొని వున్నాడుగా.

"ఆ బజార్న యింటావిడ ఎవరు పోయినా అణా యిస్తుంది. అటుపోండి" అన్నా.

"అయ్యా అటే పోతున్నామండి," అంది.

నేను అటు బజారువైపు వెళ్దామని కొంచం దూరం వెళ్లాక యింకో బిచ్చగాడు కనపడ్డాడు. అతనికి ఒకేకాలు—రెండోకాలు కర్ర—ఒకేచెయ్యి. రెండో చెయ్యి మొండిది.

"ఇదిగో యిది తీసికో."

గిన్నెలో వేయించుకొన్నాడు, తడబడుతూవచ్చి. "ఇటుచూడు ఒక పని చేస్తావ్?"

"ఏందండి?"

"బిచ్చగాళ్ళు గుంపులుగా ఎక్కడుంటారు?"

"ఆ పెళ్లోరింటికాడ-ఏమన్నా దొరుకుద్దని."

"నీకో పావలా యిస్తా యీ పనైయ్"

"..........."

"ఈ బజారు చివర ఆయింట్లో ఎవడు పోయినా అణాయిస్తారని వాళ్ళతో చెప్పు-నేనూ నీ వెంబడివచ్చి దూరంగా నిలబడతా." అని పావలాబిళ్ళ వాడిగిన్నెలో పడేశా.

పదిగజాలు పోవటానికి పావుగంట గంటేడు. 'ఎవణ్ణి వుద్ధరిద్దామని పొద్దున్నే యీ వుద్యోగం పెట్టుకున్నా?' అనుకున్నా, అతనితో నడవలేక.

పెళ్లింట్లో నీళ్ళు గోడవెంబడి కాలువకు ఎక్కువై బజార్లో పొర్లాయి. బజారంతా బురద - మురికినీళ్ళ బురద.

(39-వ పేజీ చూడండి)

**నపుంసకతైలం**

అంగ నరములు బలహీనతచెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ.10/కల్దార్ వి.పి.రూ 1-0-0.

ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్.

ఎన్నో గంటలకొద్దీ ఆ పెద్ద మనుష్యులను మాటల్లో పెట్టి తిండ్లు తినిపించి ఎంతోసేపు అక్కడనుంచీ కదిలి పోనీకుండా వుంచాడు. ఎంతసేపటికీ గడియారం గంటలు కొట్టలేదు. చివరకు తనకే ప్రాణం విసికి, అయిన ఖర్చు చాలక యింకా యీ తిండిబోతులకు మేత పెట్టటం దండుగనిపించి, విందు ముగింపచేశాడు.”

“మరి ఆగడియారం ఎందుకు గంటలు కొట్టలేదు.?”

“ఆ గడియారాన్ని దొంగిలించిన వాడు యీ రాకుమారుడికంటే తెలివైనవాడే. ఈ గడియారం యిలా గంటలు కొట్టుతుందనీ, తన జేబులో వుండగా యిలా యిది గంటలు కొట్టిందంటే తన ప్రాణం మీదికి వస్తుందనీ ముందుగానే గ్రహించాడు. ఆ గడియారం అలా తన జేబులో వుండగానే చేతులు జేబులోకి పోనిచ్చినట్లే పోనిచ్చి, గడియారం పనిచేయకుండా ఆపివేసి వుంటాడు.”

పరుపుల చుట్టను ఆనుకొనివున్న సుందరం చిరాకుగా కదిలాడు.

“అదేమిటోయ్ సుందరం! ఏమైందేమిటి?”

“వీటి దుంప తెగ! వెధవ నల్లులు యీ పరుపుచుట్టనిండా తట్టెడు నల్లులు. ఐస్ ఫ్రూట్ చీకినట్లు యివన్నీ చేరి నావంట్లో రక్తాన్ని జుర్రుతున్నాయి.” అంటూ సుందరం వీపుమీద ఒక్కటి చరుచుకొన్నాడు. (ఇంకావుంది)

# భిక్షువులు

(15 వ పేజీ తరువాయి)

బిచ్చగాళ్ళంతా యీ పార్కే ప్రవాహం ఒడ్డున కూర్చున్నారు. పావులా—దాని పని అది చేసింది.

ఒకడివెంబడి ఒకళ్లు బయల్దేరారు—గుడ్డివాడికి కుంటివాడూ, ముసల్దానికి పడుచుదీ, కాళ్లులేనివాళ్ళూ కళ్ళులేనివాళ్ళూ, ముక్కులేనివాళ్ళూ, పండ్లులేనివాళ్ళూ, గుడ్డలేనివాళ్ళూ, కూడులేనివాళ్ళూ- “పాండి, మళ్ళొద్దాం”

* * * *

పైసందు వెంబడి తిరిగి వచ్చా. గడప ముందు వీళ్ళందరు కూర్చొని వున్నారు. “వాళ్ళకు పెట్టలేదా, మాకూ పెట్టండి తల్లిగారూ” అంటోంది కుంటిది.

“మీ పేరు ఆడ చెప్పుకుంటే యింత దూరం వచ్చాంతల్లీ” అంటున్నాడు గుడ్డివాడు. నన్ను చూసి “నేను అందరికీ అణా యిస్తానన్నానట, యీ మూకంతా వచ్చింది. అంత దూరంనుంచి వచ్చారట” అంది యింటావిడ.

“పాపం తలాఒక అణా అన్నా యివ్వకపోతే బ్రతికేదెలా వాళ్లు?”

“మీ కే పంపించారా ఏం?”

“నేనేం బ్రహ్మనా లేనివాళ్ళని పుట్టించటానికీ, ఫలానాచోటికి పంపటానికి?” ★

# సిగరెట్ల అలవాటు

(30–వ పేజీ తరువాయి)

'క్షమించు' అంటున్నట్లు ఆయన ముఖంలో నాకు కనుపించేది. నాకు మాత్రం పరీక్షలపైనే ధ్యాస. వెళ్లకపోతే ఫేలవుతా నేమో నన్న భయం. పరధ్యాసలో అంటూ వుండే వాణ్ణట-పరీక్ష కెట్లాగయినా వెళ్తానని — నూటనాల్గు డిగ్రీల వుష్ణంలో. “వద్దు. పరీక్షలు పది రోజులపాటు పోస్టుపోన్ చేశారు; నీవు వెళ్లలేదని” అంటూ బుజ్జగించారు మా అమ్మా నాన్నా. ఎప్పుడూ “పిప్పలమెంతిప్పా” అని దేబురించే మా చెల్లాయి “పిప్పలమెంతు తినూ” అంటూ నాకు తన లేత చేతుల్తో ఒక పిప్పరమెంటిచ్చి నన్ను తినమని బతిమాలేది. పన్నెండోరోజుకి నాజ్వరంపూర్తిగా తగ్గింది. ఒంట్లో నీరసం మాత్రం హెచ్చుగావుంది. సాయంత్రం గాలికోసం నాకు అరుగుమీద పక్కవేశారు. రోడ్డుమీద బడి కుర్రాళ్లు మందలు మందలుగా నడుస్తూ వున్నారు, గోల చేస్తూ.

“నేను ప్యాసుకావడం ష్యూరు”

“లెక్కల్లో నే నాకు చిన్న డౌటు”

“వాడు ప్యాసైతే నేనూ తప్పక ఔతాను”

“నేను ప్రైవేటుజీతం ఎగ్గొట్టేను. ఏమౌతుందో ఏమిటో”

అంటూ ఎవళ్ల అనుమానాలు వాళ్లు చెప్పుకుంటున్నారు. అపుడు పోల్చాను “పెద్ద పరీక్షలయిపోయాయనీ, అమ్మానాన్నా నాతో జాంకేశారనీ, నాపరీక్ష పెద్దసున్నా అనీ, అన్నింటికీ మించిన సిగరెట్ల అలవాటుమాత్రం టైఫాయిడ్‌తో తప్పిందనీ.....” ★

## శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలఋతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

## శ్రీ భుజంగరావైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.